# బీఆర్ఎస్‌కు గొల్ల, కురుమల మద్దతు

- ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి
- హైదరాబాద్, జహీరాబాద్‌లో ఆత్మ గౌరవ భవనాలను నిర్మిస్తున్నాం
- స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత ఇస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు


జహీరాబాద్ : గొల్ల, కురుమ కులస్తుల ఆత్మయ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, నవంబర్ 5 : గొల్ల, కురుమ కులస్తుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని అతిథి హోటలో ఆదివారం గొల్ల, కురుమ కులస్తుల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. సభకు రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీ ప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, సీడీసీ చైర్మన్ ఉమా కాంత్‌పాటిల్ హాజరైన మాట్లాడారు. సీఎం కేసీఆర్ గొల్ల, కురుమ కులస్తుల అభివృద్ధి కోసం హైదరాబాద్‌లో అత్మగౌరవ భనవ నిర్మాణానికి స్థలం ఇచ్చి నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామాల్లో గొల్ల, కురుమలు ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి సాధించడానికి గొర్రెలు మంజూరు చేశారన్నారు. జహీరాబాద్‌లో గొల్ల కుర్మ భవన ర్మాణానికి రూ. 1.20 కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు.

కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు గొల్ల, కురుమల సంక్షేమానికి ఎలాంటి పథకాలను అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జహీరాబాద్‌లో స్థలం ఇచ్చి భవన నిర్మాణం చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలో ఆరు గ్రామాల్లో గొల్ల, కురుమల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో గొల్ల, కురుమ కులస్తులకు రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని కోరారు. తెలంగాణలో మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు.


మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు

### నిమ్న కులాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
### బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు

సీఎం కేసీఆర్ తెలంగాణలో కుల గణన చేసి, అన్ని కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానమంత్రి మోదీకి లేఖ రాసిన కేంద్రం పట్టించుకోవడం లేదని బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు అన్నారు. రాష్ట్రంలో నిమ్న కులా ల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గొల్ల, కురుమ కులస్తులకు ఆత్మగౌరవ భవనాన్ని హైదరాబాద్‌లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. జహీరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. సమావేశంలో టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, జహీరాబాద్ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి. గుండప్ప, బీఆర్ఎస్ జహీరాబాద్, కోహీర్ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, నర్సింహులు, జహీరాబాద్ డివిజన్ గొల్ల,కురుమ సంఘం అధ్యక్షుడు రమేశ్‌బాబు, నాయకులు పాండుయాదవ్, శ్రీశైలం, రాజారమేశ్, కుండి సంగం, నారాయణ, కుప్పానగర్ నర్సింహులు, లక్ష్మణ్‌తోపాటు జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్‌కల్, కోహీర్, ఝరాసంగం మండలాల్లోని గొల్ల, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన జహీరాబాద్ నియోజకవర్గంలోని గొల్ల, కురుమ సంఘం నాయకులు


చెరాగ్‌పల్లి చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

### అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద
## రూ. 19.90 లక్షల నగదు స్వాధీనం

- మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు కారులో తరలింపు

జహీరాబాద్, నవంబర్ 5 : కర్ణాటక సరిహద్దులోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 19.90లక్షల నగదును సీజ్ చేశామని చెరాగ్‌పల్లి ఎస్సై నరేశ్ తెలిపారు. ఆదివారం ఉదయం జహీరాబాద్ మండలంలోని చెరాగ్‌పల్లి శివారులో మాడ్గి చౌరస్తా వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద కర్ణాటక, మహారాష్ట్ర వైపు నుంచి వస్తున్న వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. మహారాష్ట్రలోని ఉమర్గాకు చెందిన వ్యక్తులు కారులో నగదు తరలిస్తున్నారు. నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తే కేసులు

- పీచెర్యాగడిలో గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రంపై దాడులు
- సిలిండర్ల స్వాధీనం, నిర్వాహకుడిపై కేసు నమోదు


పీచెర్యాగడిలో నిర్వాహికుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కోహీర్, నవంబర్ 5 : అక్రమ వ్యాపారాలను నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా పోలీస్‌శాఖ ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని పీచెర్యాగడి గ్రామంలో నమ్మదగిన సమాచారంతో అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ వ్యాపారం నిర్వహించే మహ్మద్‌గౌస్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎస్పీ రూపేశ్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టామన్నారు. నమ్మదగిన సమాచారంతో పీచెర్యాగడిలో దాడులు నిర్వహించి ఇండియన్ గ్యాస్, భారత్ గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న మహ్మద్‌గౌస్‌ను అరెస్టు చేశామని తెలిపారు. 32 గ్యాస్ సిలిండర్లు, 7 ఖాళీ సిలిండర్లతోపాటు గ్యాస్ ఫిలింగ్‌కు వినియోగించే సామగ్రిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. జహీరాబాద్‌లో బెల్ట్‌షాపును నిర్వహిస్తున్న వ్యక్తి నుంచి 44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పీచెర్యాగడి, జహీరాబాద్‌లో ఒక్కొక్కరిపై కేసు నమోదు చేశామన్నారు.

## మాణిక్‌రావును గెలిపించాలి

- కార్యకర్తలతో బీఆర్ఎస్ న్యాల్‌కల్ మండలాధ్యక్షుడు రవీందర్


ముంగి గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్

న్యాల్‌కల్, నవంబర్ 5 : జహీరాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నూర్ రవీందర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని ముంగ చౌరస్తాలో పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న మాణిక్‌రావును గెలిపించేలా కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి

- డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్
- ఈదులపల్లిలో నాయకుల చేరిక

జహీరాబాద్, నవంబర్ 5 : బీఆర్ఎస్‌తో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, పేద ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తారని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. జహీరాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీసులో ఆదివారం ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ చేరారు. ఈదులపల్లి బీజేపీ గ్రామాధ్యక్షుడు బస్వరాజ్‌తోపాటు బీజేపీ, కాంగ్రెస్ నేతలు జనార్దన్‌రెడ్డి, శేఖర్, పాండు, రాచన్న, మహేశ్‌యాదవ్, శ్రావణ్, దర్శన్, రమేశ్, జగదీశ్వర్‌రెడ్డి, సతీశ్‌యాదవ్, ప్రశాంత్, నాగరాజు, నవాజ్‌రెడ్డి, శేఖర్, నవాజ్ చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బసవరాజ్‌పాటిల్, బీఆర్ఎస్ నాయకుడు అమర్నాత్ ఉన్నారు.

## కారెక్కిన అయూబ్ అలీ

అందోల్, నవంబర్ 5 : మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌అలీ ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని తాలెల్మ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంటి రాహుల్ కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వ పథకాలు నచ్చడంతో బీఆర్ఎస్‌లో చేరానని అయూబ్‌అలీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగయ్యగౌడ్, నాయకులు సుభాష్‌చందర్, ఎల్లేశ్ పాల్గొన్నారు.


మద్రిలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ నాయకులు

## ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

కోహీర్, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం మద్రి గ్రామంలో నిర్వహించిన సభలో గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. రాజనెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో గులాబీ కండువా ధరించారు. బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రమేశ్, లచ్చమ్మ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు మ్యాదరి ఆనంద్, ఈశ్వరప్ప, సత్యం ముదిరాజ్ తదితరులు ఉన్నారు.


రాజనెల్లిలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు